

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,11 జులై 2025

8 పేజీలు

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపేట

### ఏజెన్సీలో గిరిజన విద్యార్థులు అభివృద్ధికి అనేక పథకాలు : ఎమ్మెల్యే శిరీషదేవి

### విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలి : పిఓ కట్ట సింహాచలం



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష భాస్కర్ అన్నారు.రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల పాఠశాల నందు ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే శిరీష భాస్కర్ , ప్రాజెక్ట్ అధికారి కట్ట సింహాచలం ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష భాస్కర్ మాట్లాడుతూ ఏజెన్సీలోను గిరిజన విద్యార్థులు అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థుల తల్లిదండ్రుల పేరెంట్ సమావేశం విద్యార్థుల భవిష్యత్తుపై ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు.ప్రతి విద్యార్థి మంచి చదువు చదివి ఉన్నత శిఖరాలకు వెళ్ళే విధంగా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఎప్పటికప్పుడు పాఠాలు చదువుకోవాలన్నారు. అర్హులైన ప్రతి విద్యార్థికి ఒక ఇంటిలో ఎంతమంది విద్యార్థులు చదువుకున్న తల్లికి వందనం పథకం ద్వారా వారి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థికి విద్యకు సంబంధించిన మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం నిబంధన ప్రకారం మెనూ అమలు చేయడం జరుగుతుందని అలానే విద్యార్థులందరికీ కొత్త యూనిఫారం అందజేయడం జరిగిందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని బడి ఈడు వచ్చిన పిల్లలందరికీ పిల్లల తల్లిదండ్రులు దగ్గర్లో ఉన్న పాఠశాలలకు పంపించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంత అభివృద్ధికిఅనేకకార్యక్రమాలు ప్రవేశపెడుతున్నాయని ఆమెపేరుకున్నారు. మారుమూల గ్రామాలలో నెట్వర్క్ సౌకర్యం ఏర్పాటుచేయడం జరిగిందని అదేవిధంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి ఇంటిదగ్గర పర్యావరణ పరిరక్షించుకునే విధంగా ఒక మొక్కను నాటి రానున్న తరాల వారికి ఉపయోగపడే విధంగా కృషిచేయాలని విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులను ఎమ్మెల్యే కోరారు. విద్యాభివృద్ధిపై ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. రంపచోడవరం డివిజన్ కేంద్రంలో గిరిజన యువతి యువకులు ఇంజనీరింగ్, మెడికల్ సీట్లు సంపాదించే విధంగా ఒక ప్రత్యేక శిక్షణ కాలేజీ

- తరువాయి 2లో..



# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం

### -అభివృద్ధి ఓర్వలేక వైసీపీ తప్పుడు ఆరోపణలు
### -ఎమ్మెల్యే బండారు

కొత్తపేట,మేజర్‌న్యూస్ : **కూటమి పాలనలో వికాసం దిశగా రాష్ట్రం** పయనిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారుసత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం కొత్తపేట మండలం అవిడి, ఖండ్రిగ గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగుకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కూటమి ఏడాది పాలనలో ఇంటింటికీ అందుతున్న సంక్షేమం,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో విధ్వంసం ఒక్కటే ఉండేదన్నారు. తల్లికి వందనంతో చరిత్ర సృష్టించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ఈ నెలలోనే అమలవుతుందన్నారు

- తరువాయి 2లో..

# బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### – సబ్ కలెక్టర్ కల్పశ్రీ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో బాల బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ అన్నారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ప్రభుత్వ పాఠశాలల, జూనియర్ కాలేజీ విద్యార్థుల పేరెంట్స్ సమావేశానికి సబ్‌కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏ చదువు చదవాలో అదేవిధంగా ఏఉద్యోగం సంపాదించాలో ముందుగా ఒక గోల్ పెట్టుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని అదేవిధంగా ఏరోజు చెప్పిన పాఠాలు ఆరోజు చదువుకొని ఎప్పుడు పరీక్షలుపెట్టినాపోటీ పరీక్షలకు సిద్ధంగా ఉండాలని ఆమె అన్నారు. విద్యార్థుల

- తరువాయి 2లో..

# పేదరికం నిర్మూలనకు బంగారు కుటుంబాలకు దత్తత నివ్వాలి

### – జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ దాతలు ప్రజలు భాగస్వామ్యంతో పి4 స్కీంద్వారా జీరో పేదరికం సాధించడానికి గ్రామస్థాయి నుండి మార్గదర్శకులను ఎంపిక చేస్తూ బంగారు కుటుంబాలకు దత్తత నివ్వాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జీరోపేదరికం పి4పథకం అమలు విధి విధానాలు, క్షేత్ర స్థాయిలో బంగారు కుటుంబాల వారిని జిఎస్‌డబ్ల్యూ సూక్ష్మ స్థాయిలో తనిఖీ చేసి వారి అవసరాల గుర్తింపు, బంగారు కుటుంబాల విద్యా వసతులు, సామాజిక భద్రత కమ్యూనిటీ సదుపాయాలు,జీవనోపాదులు,ఉద్యోగాల కల్పన,ఆర్థిక సపోర్టు వంటిఅంశాలపై నివేదిక రూపకల్పన, మార్గదర్శకులు ఎంపిక,ఎన్టీఆర్ భరోసా,రెవెన్యూ సేవలు, ఆసుపత్రి సేవలు, దేవాలయాల్లో సదుపాయాలు అంశాలపై నెగిటివ్,పాజిటివ్ సంతృప్తి స్థాయిలు, సీజనల్ వ్యాధులు, వివిధ సంక్షేమ వసతి గృహాలలో వసతులు కల్పన మరమ్మత్తు పనులు కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్లు నెలకొల్పేందుకు భూసేకరణఅంశాలపై జిల్లాలవారీగా సమీక్షించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 64 వేల మంది బంగారు కుటుంబా లను గుర్తించడం జరిగిందని వీరి అందరి అర్హతలను మరొకసారి సూక్ష్మస్థాయిలో విచారించేందుకు జిఎస్‌డబ్ల్యూఎస్ విభాగం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రభుత్వం షెడ్యూల్‌ని ప్రకటించిందని ఆతదుపరి అర్హులైన బంగారు కుటుంబాలకు ఆగస్టు 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 15లక్షల మంది

- తరువాయి 2లో..

# ప్రమాద బాధితుడికి అండగా జనసైనికులు

### – బండారు శ్రీనివాస్ చేతుల మీదుగా రూ.2 లక్షలు ఆర్థిక సాయం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ప్రమాదంలో గాయపడి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న జన సైనికుడుకి అండగా నిలిచారు జనసైనికులు. ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామానికి చెందిన రంకిరెడ్డి దుర్గాప్రసాద్ వృత్తి పనిమీద వెళుతు రావులపాలెం సమీపంలో ప్రమాదానికి గురవ్వడంతో తలకు తీవ్రమైన గాయం అయ్యింది. దింతో జనసైనికులు అంతా చేయి చేయి కలిపి వాట్సాప్, ఫేస్బుక్ లు ద్వారా విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి మేమున్నాం అండగా అంటూ ముందుకు వచ్చారు. ఈ విదంగా సేకరించిన రూ.2 లక్షలు విరాళాన్ని కొత్తపేట నియోజకవర్గ జెనసేన పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్ చేతులు మీదుగా అందించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

# బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

మొదటిపేజి తరువాయి

తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలు ఏ విధంగా చదువుచున్నది వారి ప్రవర్తన ఏవిధముగా ఉన్నదిగమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థులకుఎట్టి పరిస్థితు ల్లోనూ సెల్‌ఫోన్ ఇవ్వరాదన్నారు. బాగా చదువుకునే విధంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాల న్నారు. ఏజెన్సీలో బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందన్నారు.ఏజెన్సీలో ప్రతిరోజు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం మెనూ అమలు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి వారి ఇంటి దగ్గర ఒక మొక్కను నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం, అదేవిధంగా కొత్త యూనిఫారం సద్వినియోగపరుచుకొని విద్యార్థులందరూ బాగా చదువుకోవాలన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి.సాయి ప్రశాంత్ మాట్లాడుతూ మీ పిల్లలు క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు ఏ విధంగా చదువుచున్నది, అదేవిధంగా వారి ప్రవర్తన ఏ విధంగా ఉన్నది ప్రతి నెల ఉపాధ్యాయులతో సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు మంచి స్థాయికి వెళ్లాలంటే మంచి చదువులు చదివించే బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో యువతీ యువకులు చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యపై దృష్టి పెట్టి మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఒక మొక్కను నాటి రానున్న తరాలవారికి పర్యావరణ పరిరక్షించే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్ ఒక పండగ వాతావరణంలో విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికి భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటర్మీడియట్‌లో టి.రాజేశ్వరికి 500 మార్కులకు 456 మార్కులు, ఎం భాగ్యలక్ష్మి 500 మార్కులకు 411 మార్కులు, పి.కృపా కీర్తన 500 మార్కులకు 409 మార్కులు, ముకేంద్ర 500 మార్కులకు 407మార్కులు, ఎం.శాంత కుమారి 500 మార్కులకు 400 పైగా మార్కులు సాధించిన రేజింగ్ స్టార్లకు అదేవిధంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కె.హర్షిణి 600 మార్కులకు 537 మార్కులు, డి.భార్గవి 600 మార్కులకు 542 మార్కులు సంపాదించిన రేజింగ్ స్టార్లకు సబ్ కలెక్టర్ ,సబ్ డివిజనల్ పోలీస్ అధికారి మెమొంటోలతో శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య, విద్యా కమిటీ చైర్మన్ దుమంతు సుందర్ సింగ్, వైస్ చైర్మన్ స్రవంతి, జె.బాబురావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.కృష్ణ, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, శ్రీనివాసరావు, కె.వి.కె.మత్స్యశాఖ సైన్టిస్ట్ వీరాంజనేయులు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రావు, లెనోరా విద్యా సంస్థల డైరెక్టర్ బి.ఇందిరా జాన్ రత్నం, లయన్స్ క్లబ్ సభ్యులు మంగతాయారు,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపేట

మొదటిపేజి తరువాయి

ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ లోను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యార్థుల తల్లిదండ్రుల పేరెంట్స్ మీటింగ్ ఒక పండగ వాతావరణం లాగా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఏరోజు కారోజు చదువుకొని మంచి చదువులు చదువుకోవాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా గిరిజన విద్యార్థులు చదువుకునే విధంగా గురుకుల పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు , ఆశ్రమ పాఠశాలలు ఎక్కడికి అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్లో మొత్తం 11 మండలాల్లో 916 వివిధ రకాలైన ప్రభుత్వ పాఠశాలలలో 52 వేల 250 మంది విద్యార్థులు కలరని అదే విధంగా పర్యావరణ పరిరక్షించుకునే విధంగా ప్రతి విద్యార్థి ఇంటిదగ్గర మొక్క నాటే విధంగా సుమారు 40 వేల వివిధ రకాలైన మొక్కలు అందజేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి సింహాచలంఅన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాలులో , ఇంటర్మీడియట్ ఫలితాల్లోమెరిట్ సాధించిన సైన్ స్టార్ విద్యార్థులను ఎమ్మెల్యే, పిఓ స్థానిక ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు సమక్షంలోఘనంగా సత్కరించి మెమంటోలు అందజేశారు.

# బాలుడు మృతికి కారకులెవరు?

– వైద్యం వికటించి బాలుడు మృత్యువాత పడినట్లు తల్లిదండ్రుల ఆరోపణ

– సకాలంలో చేరుకోని అంబులెన్స్



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం బండిరేవు గ్రామానికి చెందిన నూపా జయదేవ్ వైద్యం వికటించి మృతి చెందాడని మృతుడు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మూడు రోజులుగా బాలుడు అనారోగ్యంతో బాధపడుతుండగా బుధవారం తోటపల్లి ఆర్.ఎం.పి. డాక్టర్‌ను సంప్రదించగా పలు వైద్య పరీక్షలు నిర్వహించి ఇంజక్షన్ వేసి మందులు రాసారని, ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన బాలుడు తీవ్ర అస్వస్థకు గురి కావడంతో సమీపంలోనీ లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాడం జరిగింది అని, అప్పటికే బాలుడు పరిస్థితి విషమంగా ఉండటంతో ఆక్సిజన్ పెట్టి వైద్యం అందించడం జరిగింది అని, మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా, ఎటపాక మండలానికి చెందిన అంబులెన్సు మరమ్మత్తులు గురి కావడంతో కూనవరంలోని అంబులెన్సుకు కాల్ చేయగా రెండు గంటల వరకు అంబులెన్సు రాలేదు అని, బాలుడు పరిస్థితి విషమించి ఆసుపత్రిలోనే మృతి చెందాడు అని బాలుడి తల్లిదండ్రులు తెలిపారు. అంబులెన్సు సకాలంలో వచ్చివుంటే బాలుడు బ్రతికేవాడని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతుడు గుండె వ్యాధితో బాధప్పుడుతున్నట్లు, గుండె సంబంధిత వ్యాధికి ట్రీట్మెంట్ తీసుకుంటున్నట్లు లక్ష్మీపురం పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ గౌతమి తెలిపారు.

# కూటమి పాలనలో ఇంటింటికి సంక్షేమం

మొదటిపేజి తరువాయి

.వైసీపీ నాయకులకు ప్రజలన్నా, మహిళలన్నా ఏమాత్రం గౌరవం లేదన్నారు.వైసిపి నాయకులు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వారు ఎన్ని ఎత్తుగడలు వేసినా కూటమి వైపే ప్రజలు ఉన్నారని వ్యాఖ్యానించారు.ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలనకు బంగారు కుటుంబాలకు దత్తత నివ్వాలి

మొదటిపేజి తరువాయి

బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు దత్తత నివ్వాలని లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ఆ మేరకు జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాల్సి ఉంటుందని తెలిపారు. మన తెలుగు సమాజానికి తోడుగా పేరిట విద్యా వసతులు సామాజిక భద్రతా పింఛన్లు, సామాజిక సదుపాయాలు, జీవనోపా దులు ఉద్యోగాలు కల్పన ఆర్థిక సహాయం వంటి అంశాలను సేకరిస్తూ జీరో పేదరికం సాధన దిశగా బంగారు కుటుంబాల ప్రాధాన్యత అవసరాలను తీర్చేందుకు మాడ్యూల్ ప్రకారం ముందుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారు కంప్రెసర్ బయోగ్యాస్ ప్లాంట్లు నిర్మాణానికి ముందుకు వచ్చారని ప్లాంట్లు ఏర్పాటుకు అనువైనచోట్ల గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్లాంట్లు ఏర్పాటుపై అభిప్రాయాల ను సేకరిస్తూ భూసేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆసుపత్రి సదుపాయాలు దేవాలయ సదుపాయాలు రెవిన్యూ సేవలు అంశాలలో ఆశిం చిన సంతృప్తి స్థాయి లలో పురోగతిని తీసుకుని రావాలని ఆదేశించారు. సుపరిపాలనలో తొలి అడుగు దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అదే స్థాయిలో అన్ని రంగాలలో సంతృప్తి స్థాయిలను మెరుగు పరచాలన్నారు. సంక్షేమ వసతి గృహలలో వసతులను మెరుగుపరచడంతోపాటు విద్యార్థిని విద్యార్థుల భవితవ్యానికి బంగారు బాటలు వేస్తూ వారి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలని ఆదేశించారు సీజనల్ మరియు కీటక జనిత వ్యాధులు నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. జ్వర పీడిత కేసులు పట్ల అప్రమ త్తంగా ఉంటూ వ్యాధుల తీవ్రతను పూర్తిగా అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఎం.దుర్గారావు, జిల్లా ఆర్థిక గణాంక అధికారి మురళీకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి పి.జ్యోతిలక్ష్మి దేవి, బీసీ వెల్ఫేర్ అధికారి రమేష్ డిపిఓ శాంతిలక్ష్మి, డివిఎల్‌డివో రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# లీకేజీని అరికట్టారు..ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది



– గ్రామస్తులు భయాందోళన అవసరం లేదు

– ఆర్డీవో కే.మాధవి

**అమలాపురం, మేజర్ న్యూస్ :** మామిడికుదురు మండలం పాశర్లపూడి లంక ఓఎన్జీసీ క్షేత్రంలో వెల్ సిఎస్‌సివి, రిగ్గు నెంబర్ ఈ 2000–3 లో డ్రిల్లింగ్ చేస్తుండగా అత్యధిక పీడనంతో ఒకేసారి పెద్ద శబ్దంతో మడ్ తో కూడిన గ్యాస్ ఎగిసిపడి పరిస్థితి శృతిమించడంతో ఓఎన్జిసి సాంకేతిక బృందం చాకచక్యంగా వ్యవహరించి బోరుబావి నుండి లీకేజీని అరికట్టారని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, గ్రామస్తులు భయాందోళనకు గురికావలసిన అవసరం లేదనీ ఆర్డీవో కే.మాధవి తెలిపారు. గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఈ నెల తొమ్మిదో తేదీ రాత్రి 7:45 నిమిషాలకు రిగ్ నుండి మడ్‌తో కూడిన శబ్దం, గ్యాస్ లీకేజ్ అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యొక్క డ్రిల్లింగ్ కార్యకలాపాలు గత 77 రోజులుగా కొనసాగుతున్నాయని, ఈనెల తొమ్మిదో బుధవారం తేదీ రాత్రి 7:45 నిమిషాలకు డ్రిల్లింగ్ చేస్తుండగా మడ్‌తో కూడిన గ్యాస్ లీకేజ్ పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురి అయ్యారన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, ఎటువంటి భయాందోళనకు గురికావలసిన అవసరం లేదన్నారు. ఇప్పటివరకు ఈ డ్రిల్లింగ్ పాయింట్‌లో 2,866 మీటర్ల లోతున డ్రిల్లింగ్ యాక్టివిటీ కొనసాగించారని ఇంకా 46 మీటర్లు ఒక నెల పాటు డ్రిల్లింగ్ చేయాల్సివుందన్నారు. డ్రిల్లింగ్ పాయింట్లో చమురు సహజ వాయువుల స్థితిగ తులను మరొక్కసారి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. చమురు సహజ. వాయు నిక్షేపాలు డ్రిల్లింగ్ పాయింట్లో ఉన్నాయని మరొకసారి నిర్ధారించిన పక్షంలోనే ఓఎన్జిసి నిపుణుల పర్యవేక్షణలో పూర్తి భద్రత నియంత్రణ చర్యల నడుమ తదుపరి డ్రిల్లింగ్కు అనుమతించడం జరుగు తుందని ఆమె స్పష్టం చేశారు. బోరు బావి పైప్ లైన్లు ఏర్పాటు వంటి ప్రక్రియకు సంబంధించి మరొక నెల సమయం పడుతుందన్నారు. ఓఎన్జిసి సిబ్బంది చాకచక్యంతో లీకేజీలు అదుపులోకి తేవడంతో ప్రమాదం తప్పిందని, గ్రామస్తులు ఎవరు భయాందోళనకు గురికావలసిన పనిలేదని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి జిజిఎం రఘుమీనన్ నేతృత్వంలోని బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి అండగా జనసైనికులు

మొదటిపేజి తరువాయి

బాధిత కుటుంబం వైద్య ఖర్చులకు పడుతున్న ఇబ్బందులు గుర్తించి జనసైనికులు ముందుకు వచ్చి విరాళాలు సేకరించి కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయం అని అన్నారు.జనసేనఅధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు ఆపదలో ఉన్నవారికి చేయూతఅందిస్తూ అందరిమన్ననలు పొందు తున్నారని అన్నారు. జనసైనికులు సేకరించిన విరాళానికి బందారు శ్రీనివాస్ 10వేల రూపాయలు సమకూర్చగా 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం దుర్గాప్రసాద్ కుటుంబానికి అందజేసి బాధితుడి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెర్ల రాము, ఎంపిటిసి వీరబాబు జనసేన పార్టీ నాయకులు చేకూరి కృష్ణంరాజు, సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాశ్ నారాయణ (జేపి), పుత్ర సాయిరాం, మెర్ల నాగేశ్వరరావు, బందెల గురవయ్య, నామాల ఏసు, బందెల నాగన్న, బాలు, సత్య, అశోక్ కుమార్, పొట్రాజు, సంజు, గోప మనోహర్, గోప తరుణ్, లోవరాజు, ప్రకాష్ వీర మహిళలు చుట్టుగుల్ల వరలక్ష్మి, నేతునూరి సుందరి పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా గౌరవప్రదంగా కేసులు పరిష్కారం



– 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** మధ్యవర్తిత్వం ద్వారా గౌరవప్రదంగా కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాల వారికి సమయం, వ్యయం ఆదా అవుతుందని, పెద్దాపురం 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి అన్నారు. సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం వారోత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలామంది ఏళ్ళ తరబడి న్యాయం కోసం కోర్టుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఇటువంటి వారు మధ్యవర్తిత్వం ద్వారా గౌరవప్రదంగా కేసులు పరిష్కరించుకునేందుకు మధ్యవర్తిత్వం ఎంతో దోహదపడుతుందన్నారు. దీనికి సంబంధించి పెద్దాపురం కోర్టు పరిధిలో మధ్య వర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులు ఎ.వి.జనార్ధనం, దేవేంద్రకుమార్ జైన్, టి.సూకరాజు, మడికి రాంబాబు, ఎ.ప్రభూజీ, ఎస్.కె.వల్లిబాబు ,ఎస్.విశాలాక్షిలతో ఏడుగురు ఉన్నారని తెలిపారు.

ఈ మధ్యవర్తులు కేసులలో ఉన్న ఇరువర్గాల వారిని తమ సమస్యను పరిష్కరించుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తారన్నారు. ఈ పరిష్కారానికి చట్టభద్రత కల్పించబడుతుందన్నారు. కుటుంబ కేసులు, ఆస్తి తగాదాలు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మోటార్ వాహనాల కేసులు ఈ మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు. వారం రోజుల పాటు కమిటి సభ్యులు వివిధ రూపాలలో ఈ మధ్యవర్తిత్వ కేసుల పరిష్కారంపై అవగాహన కల్పిస్తారన్నారు. అనంతరం జూలై 1 నుంచి 90 రోజుల పాటు మధ్యవర్తిత్వం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి కె.దీప దైవకృప, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్.దేవీ రత్నకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తటవర్తి సత్యనారాయణ, పలువురు న్యాయవాదులు, పాల్గొన్నారు.

# మెగా పిటిఎంలో పాల్గొన్న డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి +2 హైస్కూల్ నందు గురువారం విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవల్లి అధ్యక్షతన మెగా పేరెంట్–టీచర్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, దానిలో భాగంగానే వినూత్న ప్రణాళికలు అమలు చేస్తూ, మరిన్ని కొత్త పథకాలు అమలు చేస్తున్నారని డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేలంగి వెంకట్రావు, రేలంగి బుజ్జి, కొమ్మిరెడ్డి బుజ్జి, సూకలమంతి పద్మారావు, గ్రామంలోని కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

అలాగే జి.రాగంపేట గ్రామంలో స్కూల్ నందు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మెగా పిటిఎం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ టిడిపి అధ్యక్షులు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటి సభ్యులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ), టిడిపి నాయకులు దూసర్లపూడి యేసుబాబు పాల్గొని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం లొల్ల గ్రామానికి చెందిన హనుమంతు వర్జుల సూర్య వెంకట నరసింహ కుమార్, లక్ష్మి ఫణి కుమారి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# విద్యార్థుల ఉన్నత స్థానంలో ఉండేలా ఉపాధ్యాయ కృషి చేయాలి



–ఎంపీపీ సత్తిబాబు

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండే విధంగా ఉపాధ్యాయ బృందం కష్టపడి పని చేయాలని సామర్లకోట మండల పరిషత్ అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు అన్నారు. గురువారం సామర్లకోట మండలం,, వేట్లపాలెం గ్రామం లో వున్న శ్రీ కొండపల్లి గంగన్న మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం గురువారం నిర్వహించడం ఈ సమావేశానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని పి.అనురాధ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు బొబ్బరాడ సత్తిబాబు హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ సత్తిబాబు మాట్లాడుతూ మండలంలో ఉన్న అతిపెద్ద హైస్కూలు వేట్లపాలెం హైస్కూల్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా అధ్యాపక బృందం పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు హై స్కూల్లో చదివిన అనేక మంది విద్యార్థులు దేశ విదేశాల్లో సైతం ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు

గ్రామ సర్పంచ్ చిల్లి వెంకటలక్ష్మి మరియు తెలుగుదేశం నాయకులు గుమ్మెళ్ళ రామకృష్ణ ,, వైస్ ప్రెసిడెంట్ గోలి శ్రీరామ్ చౌదరి, నున్న వెంకటరాజు ఎంపిటిసి సభ్యులు పాలచర్ల సతీష్ ఎస్ఎంసి ఛైర్మన్ పితల నాగ శివ ,వైస్ ఛైర్మన్ జి.రేవత ఎస్ఎంసి సభ్యులు, రామ కృష్ణ సేవ సమితి సభ్యులు, పాఠశాల రిటైర్డ్ ఉపాధ్యాయులు వి.సత్యనారాయణ మరియు పివి వి.సత్య నారాయణ వేట్లపాలెం పి.హెచ్.సి డాక్టర్ జగదీష్ , జి. సాయిబాబు కామరాజు మరియు వాళ్ళ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.అనురాధ హై స్కూల్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బంగారు రాజు మరియు తల్లితండ్రులు ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# ఛండీహోమంలో పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు గురువారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవార్కి పౌర్ణమి సందర్భంగా ఛండీహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పౌర్ణమి సందర్భంగా ఆషాఢ మాస జాతర మహోత్సవాలు పురస్కరించుకుని దేవస్థాన కళ్యాణ మండపం నందు కుంకుమ పూజలు, వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో కేసులు సత్వర పరిష్కారం

–అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కోర్టులో పెండింగ్ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు మధ్యవర్తిత్వం చేయడం ద్వారా కేసులు పరిష్కారం అవుతాయని 12వ అదనపు జిల్లా జడ్జి ఎం. శ్రీహరి అన్నారు. పిఠాపురం కోర్టు ఆవరణలో... అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు అధ్యక్షతన జరిగిన న్యాయవాదులు, కక్షిదారులు మధ్యవర్తత్వంపై అవగాహన కార్యక్రమం గురు వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు జడ్జి ఎం. శ్రీహరి మాట్లాడుతూ... కోర్టులో పెండింగ్ కేసులు పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఎంతో అవసరమని, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమైన కేసులకు లోక్ అదాలత్ వల్లే అవార్డు పాస్ చేయడం జరుగుతుందని, ఇదే తుది తీర్పుగా వెల్లడి చేస్తామని, తద్వారా సమయం వృధా కాకుండా మిగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి, జిల్లా కోర్టు ఏపీపీ బత్తిన లక్ష్మణ దొర, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.


## రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 108/25-ఇ1 తేది. 10.07.2025

**ఇ ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

రామచంద్రపురం పురపాలక సంఘం నందు పురపాలక సంఘ సాధారణ నిధులు, ఎమ్.పి.లాడ్ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘం నుండి 16 పనులు చేయుటకు గాను రూ.89,10,314/- అంచనాలతో టెండర్లు పిలువబడినవి.

**టెండర్ బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ :**
10-07-2025 ఉదయం గం॥ 10.00 ల నుండి.

**టెండర్ బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ :**
17-07-2025 మధ్యాహ్నం గం॥ 3.00 వరకు.

మిగిలిన వివరములు http://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సం// కె.వి.ఆర్.ఆర్.రాజు,
కమీషనరు,
రామచంద్రపురం మున్సిపాలిటీ

# కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి

- డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు
- పాల్గొన్న మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు





**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, దానిలో భాగంగానే వినూత్న ప్రణాళికలు అమలు చేస్తూ, మరిన్ని కొత్త పథకాలు అమలు చేస్తున్నారని డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పేర్కొన్నారు. పెద్దాపురం పట్టణంలో మెగా పేరెంట్స్ సమావేశం స్థానిక గరల్స్ హైస్కూల్ నందు డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ ఆద్వర్యంలో, ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, దానిలో భాగంగానే మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున విద్యార్ధుల తల్లితండ్రులు, విద్యార్ధులు ఈ సమావేశం సద్వినియోగం చేసుకుని, విద్యార్ధుల విద్యాభివృద్ధిలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి.జె.రవీంద్ర, విద్యా కమిటి సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్ధులు, విద్యార్ధుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా విద్యార్ధులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. దీనిలో భాగంగా పట్టణంలోని జె.ఎన్.ఎం. మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో తల్లితండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా యు.పి.హెచ్.సి. ప్రధాన వైద్యులు డా.రాజేష్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు. విద్యార్ధులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# వాడవాడలా ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** గురు పౌర్ణమి పురస్కరించుకుని మండలంలోని వాడ వాడలా బాబా వారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండి సాయిబాబా ఆలయానికి భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొ లమూరు గ్రామంలోని సాయిబాబా వారిని స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువులను సన్మానించి, గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని సన్మానించారు . అనపర్తి లో నెలకొన్న ఔదుంబర దత్త పీఠం ఆధ్యాత్మిక ప్రకాశంతో వెలిగింది. భక్తి, శ్రద్ధల మేళవింపుతో సత్య దత్త వ్రతం, దత్త రక్ష మంత్ర హోమం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో దత్త రక్ష మంత్ర హోమం ఘనంగా నిర్వహించబడింది. వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు స్థానిక పాత ఊర్లో శ్రీ బాల రాజేశ్వరి పీఠంలో కొలువుదీరిన షిరిడి సాయినాధునికి గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెడ్డి సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు సాయిబాబా వారికి ప్రత్యేక అలంకరణ ఓం సాయి శ్రీ సాయి జయజయ సాయి నామ జపం సాయి చాలీసా పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ భక్తులకు గురు పౌర్ణమి విశిష్టత వివరించారు.

# లస్కర్ పోస్టులు నుండి మమ్మల్ని తొలగించవద్దు



-పాడా పీడి ఏ.చైత్ర వర్షిణికి వినతి

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** లస్కర్ పోస్టుల నుండి తమను తొలగించి పొట్ట కొట్టొద్దని పాడా పీడి ఏ. చైత్ర వర్షిణి, పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పిఠాపురం డివిజన్-1 సెక్షన్ పిఠాపురం పరిధిలో లస్కర్ ఉద్యోగులుగా గత 7 సంవత్సరాల నుండి 11 మంది పనిచేస్తున్నామని, ఈ లస్కర్ ఉద్యోగం పైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. పగలు, రాత్రి అని తేడా లేకుండా చేలగట్లు చుట్టూ తిరుగుతూ... రైతులకు నీరు అందించే పనిలో నిరంతరం కష్టపడి పని చేస్తున్నామని, రాత్రి సమయంలో పొలాల గట్టుపై వెళుతుండగా మాలో కొంత మంది పాము కాటులకు గురైయ్యామన్నారు. నెలకు రూ.10500/-లు చొప్పున, రోజుకు రూ.350/-లు సంవత్సరం అంతా పనిచేసినా... పది నెలలకు మాత్రమే జీతాలు ఇస్తారని, మరో 2 నెలలు జీతాలు లేకుండా సేవలు చేస్తున్నామన్నారు. మాకు 10 నెలల నుండి జీతం కూడా ఇవ్వలేదని, ఎంతో కష్టపడి తక్కువ జీతానికి పనిచేస్తున్న మమ్మలను ఇప్పుడు మా లస్కర్ ఉద్యోగాలను తొలగిస్తున్నట్లు మాకు తెలియవచ్చిందన్నారు. మా యందు దయుంచి లస్కర్ ఉద్యోగాలను నుండి తొలగించకుండా మాకు న్యాయం చేకూరుస్తారని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పరసా సతీష్, ముమ్మిడి సురేష్, గట్టెం సత్తిబాబు, మొగలి నాగేశ్వరావు, సామన వెంకట్రావు, కండపల్లి లోవరాజు, ఏలేటి సురేష్, మందపల్లి వి.వి.సత్యనారాయణ, నడిపల్లి మురళీకృష్ణ, జి.మహేష్,మంగం చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి నూతన ప్రణాళికలు

: ఎమ్మెల్యే చినరాజప్ప



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం వినూత్న ప్రణాళికలు అమలుచేస్తున్న మరిన్ని కొత్త పథకాలు అమలు చేస్తున్నారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట బచ్చు అయోధ్యా పురం మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం మెగా పేరెంట్స్ సమావేశం హెచ్ఎం తోటకూర సాయి రామ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే చినరాజప్ప ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. స్కౌట్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బడుగు శ్రీకాంత్, బస్సు వాసు, వల్లూరి దొరబాబు, మండలవిద్యాశాఖఅధికారులువై శివరామ కృష్ణయ్య పిపుల్లయ్య తదితర విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా ముక్కామల పురవీధులలో సాయి భక్తుల గ్రామసంకీర్తన

-భక్తులకు సాయిబాబా ఆలయం వద్ద అన్నసమారాధన
-గురుసేవక్ ఏ. లలితకుమారిచే పూజా కార్యక్రమాల నిర్వహణ
-చిట్టూరి జానకిరామ్ భానుమతి దంపతుల ఆధ్వర్యంలో వేడుకలు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** ముక్కామల గ్రామంలో గురుపౌర్ణమి సందర్భంగా జులై 10వ తేదీ గురువారం సాయిబాబా ఆలయం వద్ద గురుసేవక్ ఏలలితకుమారి నేతృత్వంలో చిట్టూరి జానకిరామ్ భానుమతి దంపతుల ఆధ్వర్యంలో సాయినామ సంకీర్తనలు, భజనలు, పూజా కార్యక్రమాలు, గ్రామ సంకీర్తన మేళతాళాలతో ఊరేగింపు ఘనంగాజరిగాయి. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి సంకీర్తనలులో పాల్గొన్నారు.

గురు పూర్ణిమ మరియు సాయి మందిర వార్షికోత్సవం సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర సీతారామ లక్ష్మణ ఆంజనేయ దత్తాత్రేయ సహిత శ్రీ శిరిడి సాయిబాబా వారి పూజా కార్యక్రమాలు ఉదయం కాకడ హారతి, సుప్రభాత సేవ, అభిషేకాలు, ఉచిత సామూహిక సాయి సత్య వ్రతాలు జరిగాయి. పూజ్య గురుదేవులు శ్రీ అమ్ముల సాంబశివరావు రచించిన శిరిడి సాయిబాబా వారి జీవిత చరిత్ర నుండి సత్సంగం ప్రవచనాలు నిర్వహించారు.తదుపరి పిండి వంటలతో కూడిన భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 2 వేల మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# విద్యుత్ సరఫరా అంతరాయం

**పెరవలి,మేజర్‌న్యూస్ :** జూలై 11 వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 33 కె.వి ఎస్.వి.ఆర్ ఫీడెర్ లో మరియు 11 కెవి తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం మల్లేశ్వరం ఫీడర్లో మల్లేశ్వరం ఖండవల్లి గ్రామాల్లో చెట్ల కొమ్మలు మరియు మరమ్మతులు చేయనిమిత్తం అన్నవరపాడు, మల్లేశ్వరం, కడింపాడు, పిట్టల వేమవరం మరియు ఖండవల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును. పైన చెప్పిన అన్ని గ్రామములకు చెందిన వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా సమయాలలో మార్పులు చేయబడినవి .కావున ఉదయం 5:00 నుండి 7:00 గంటలవరకు మరియు మధ్యాహ్నా12:00 గంటలనుండి సాయంత్రం 06:00 గంటల వరకు విద్యుత్ ఇవ్వబడును.

కావున వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసినదిగా ఎన్. నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ వారు ఒక ప్రకటనలో కోరారు.

# విద్యావ్యవస్థకు అధిక ప్రాధాన్యమిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



– ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని, అనపర్తి గ్రామంలోని నిర్వహించిన శ్రీ రామారెడ్డి జడ్పీ ఉన్నత బాలురు పాఠశాలలో "పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం (మెగా పిటిఎం – 2.0)" లో భాగంగా పేరెంట్స్, టీచర్స్,విద్యార్థులతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందన్నారని, గత వైసిపి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో కూడా పూర్తిగా రాజకీయాలు చొప్పించిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను, సంస్కరణలను తీసుకు వచ్చి విద్యా వ్యవస్థను సమూలంగా మార్పులు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అట్లే పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని, చిన్నారులకు బాల్యం నుంచి మొక్కల్ని పెంచడం అలవాటు చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కల పంపిణీ చేశారు. అనంతరం టిబి ముక్తి భారత్ పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. టీవీ ముక్త్ భారత్ ద్వారా టీవీని పూర్తిగా అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని, వ్యాధి నివారణకై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని టీబీ వ్యాధి నివారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్




**జగ్గంపేట,మేజర్న్యూస్** : జగ్గంపేట రాష్ట్రంలో మరో రికార్డు సాధనకు రంగం సిద్ధమైంది. ఒకే రోజు రెండు కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగాసమావేశాన్ని ప్రభుత్వం నిర్వహించనుంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు,అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు, అందరినీ ఒక చోటకు తీసుకొస్తోంది. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆలోచనతో ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారు. అయితే ఇందులో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేటలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ టీవీఎస్ రంగారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న కార్యక్రమానికి జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్,జగ్గంపేట సిడిపిఓ ఎం.పూర్ణిమ,భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ముందుగా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులచే మత్తు పానీయాలు మాధక ద్రవ్యాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. అంతేకాకుండా ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు మమొంటోలు అందించే, బాలికలచే నృత్య ప్రదర్శన కూడా చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశంలో విద్యార్థిని విద్యార్థుల యొక్క ఉన్నతని, అదేవిధంగా పాఠశాల యొక్క ఉన్నతని వివరించడం జరిగిందని తెలియజేశారు. మరి ముఖ్యంగా విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# తల్లితండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలి

– మెగా పిటిఎంలో పాల్గొన్న తల్లితండ్రులు, విద్యార్థులు





పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక ఎస్కెకెఎం జూనియర్ కళాశాల నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పిటిఎం (తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు) కళాశాల ప్రిన్సిపాల్ వి.యస్.చక్రవర్తి, ఛైర్మన్ కె.వి.ఆర్.మూర్తి, డైరెక్టర్లు మేడిది చక్రం, పి.యేసుబాబు, పి.మధుసూదనరావుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సూచించినటువంటి విద్యార్థుల తల్లితండ్రులతో అధ్యాపకులచే పలు కమిటిలి ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత, గ్రీన్ పాస్పోర్ట్ ఆవశ్యకత, తల్లితండ్రులు తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ వంటి వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, అధ్యాపకులు కె.ఎల్.ఆర్., సిబ్బంది రామకృష్ణ, రోకళ్ళ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణంలో స్థానిక శివాలయం వీధిలో గల శ్రీ వశిష్ఠ జూనియర్ కాలేజ్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో గురువులు, విద్యార్థులు తల్లితండ్రుల సమక్షంలో సమావేశం శ్రీ వశిష్ఠ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ఎస్.వి.రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వి.వి.బి.నారాయణమూర్తి (రిటైర్డ్ హెడ్మాస్టర్) పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల అభ్యుదయం గురించి, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వాడకం గురించి వచ్చే అనర్థాలు, సరైన విషయ జ్ఞానం గురించే సెల్ఫోన్ వాడాలని ఆయన తెలియజేశారు. ప్రముఖ విద్యావేత్త, అభ్యుదయ కవి వి.ఏ.ఎస్.రామకృష్ణ, సీనియర్ అధ్యాపకులు ఎస్.రామారావు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముగ్గుల పోటీలు మరియు మ్యూజికల్ ఛైర్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి.సత్తిరాజు, వైస్ప్రిన్సిపల్ డి.విజయలక్ష్మి, బోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ఏపీపీగా బత్తిన లక్షణ దొర



**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం 12వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా బత్తిన లక్ష్మణ దొర కోర్టు ఏపీపీ చాంబర్లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. 12వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా నియమితులైన లక్ష్మణ దొర బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా జడ్జి ఎం శ్రీహరి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ దొర మాట్లాడుతూ... ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ప్రభుత్వానికి, ప్రజలకు న్యాయమైన సేవలు చేసేందుకు సహకరిస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, పోలీసు ఉన్నతాధికారులు ఏపీపీ లక్ష్మణ దొర ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎం. బాబు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్, పిఠాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, న్యాయవాదులు ఎస్ ఎం ఆలీ, ఏ కె వై రెడ్డి, ముమ్మడి శ్రీను, సూరవరపు వెంకటేశ్వరరావు, ఒంటెద్దు శ్యాంప్రసాద్, కెవి రమణ, కుంజర్ల అప్పారావు, ప్రసాద్ శర్మ, సత్యనారాయణ రాజు, గౌతు రాజా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పాదగయను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**పిఠాపురం, మేజర్ న్యూస్** : బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిఠాపురంలో పర్యటించారు. పిఠాపురం ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాదగయా క్షేత్రాన్ని సందర్శించి శ్రీ పురోహితిక అమ్మవారిని, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని, శ్రీ పాద శ్రీ వల్లభ దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గండి కొండలరావు స్వగృహం నందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎస్ రాజు, బుర్ర కృష్ణంరాజు,జ్యోతుల రాజేష్, చోడిశెట్టి రమేష్, పిఠాపురం అధ్యక్షులు ఓలేటి వెంకటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి కంబాల నాగేశ్వరరావు, రవణం సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అడబాల వీర మోహన్ రావు, వాసంశెట్టి శ్రీనివాస్, యాళ్ల కృష్ణారావు, మండల అధ్యక్షులు దువ్వ గంగాధర్, చిట్ట మధు, కర్రీ సింహాద్రి అప్పన్న, పంపన శేషు తదితరులు పాల్గొన్నారు.

### జనసేనలోకి పెరవలి వైసీపీ జెడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజిని కిచ్చు



**పెరవలి,మేజర్న్యూస్** : సుదీర్ఘకాలం కాంగ్రెస్లో తదుపరి వైయస్సార్ కాంగ్రెస్ లో ఉంటూ పెరవలి మండల రాజకీయాలలో చక్రంతిప్పిన పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన కొమ్మిశెట్టి కిచ్చు సతీమణి పెరవలి జడ్పిటిసి కొమ్మిశెట్టి రామాంజిని మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. జనసేన నాయకులు అభ్యర్థన మేరకు తాను తన భర్త కొమిశెట్టి కిచ్చు జనసేనలో జాయిన్ అయ్యామని జడ్పిటిసి కొమిశెట్టి రామాంజని మేజర్ న్యూస్ కు తెలియజేశారు. ఇదే కార్యక్రమంలో చింతలపూడి జెడ్పీటీసీ సభ్యులు పొల్నాటి శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల ఆంజనేయులు, అత్తిలి జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి తదితరులు జనసేన పార్టీలో చేరారు.

# విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముగ్గురూ పిల్లలు భవిష్యత్తుకు కీలకం





## – శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్

**రావులపాలెం, మేజర్ న్యూస్** : విద్యార్థులలో ఉన్న నైపుణ్యం, ఇతర లోపాలను గుర్తించి వాటిపై చర్చించేందుకు పిటియం సమావేశాలు చక్కటి వేదిక అని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ జగదీష్ పేర్కొన్నారు. విద్యార్థి తన భవిష్యత్తుని మెరుగు పరుచుకోవడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని, మంచి అలవాట్లను అలవర్చుకునే విధంగా తగు శిక్షణ ను తల్లిదండ్రులే ఇవ్వాలని, పిల్లలకు మొదటి గురువులు తల్లిదండ్రులేనని ఉదయం లేచిన మొదలు స్కూల్‌కి తయారవ్వటం, టిఫిన్ భోజనం వంటి కార్యక్రమాలు సక్రమంగా ముగించు కోవడంతో పాటు విద్యార్థులతో కూడా స్కూలుకు సిద్ధపడి బుక్స్ బ్యాగ్ సర్దుకోవడం, వాటర్ పట్టడం వంటి అలవాట్లతో మంచి ప్రవర్తనతో నడుచుకోవడం సాయంత్రం ఇంటికి రాగానే బుద్ధిగా చదువుకొని తల్లిదండ్రులకు పనులలో సహకరించి, వారు చెప్పిన విధంగా సాయంత్రం పడుకునే వరకు వారి విధి విధానాలను తల్లిదండ్రులే దగ్గర ఉండి నేర్పించి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇరువురిపై ఉందన్నారు. ఇంటి వద్ద ప్రవర్తన, స్కూల్‌లో ప్రవర్తన విషయంలో దగ్గర ఉండి చూసే అవకాశం ఉందని వారు ఇరువురు చర్చించుకోవడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. చిన్నారులు మత్తు పదార్థాలు అలవాటుగా మారుతున్నాయని వీటిని గుర్తించి తల్లిదండ్రులు అరికట్టాలని అన్నారు. చిన్నారిలలో ముఖ్యంగా జిజ్ఞాసతో పెద్దవారు చేసే ప్రతి పనిని అనుకరిస్తూ వారు ఆవిధంగానే చేయాలని ఆలోచిస్తారని, అదే అలవాటుగా మారుతుందని ఆమె అన్నారు. అందువలన తల్లిదండ్రులు పిల్లల ముందు మంచి ప్రవర్తన కలిగి జాగ్రత్తగా ఉండాలని ఆమె తెలియజేశారు. తల్లిదండ్రులు చిన్నారులను చిన్న వయసు నుంచే వారి ప్రవర్తనను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని, వారిని కుటుంబ పెద్దలు స్నేహితులు, బంధువుల పిల్లలతో ప్రవర్తించే తీరును ఎప్పటికప్పుడు గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. తోటి పిల్లలకు ఏమైనా చెడు అలవాట్లు ఉంటే ఆ పిల్లల ప్రవర్తనను వారి తల్లిదండ్రులకు వెంటనే తెలియజేసి జాగ్రత్త వహించే విధంగా మన వంతు కృషి చేయాలని తెలియజేశారు. తద్వారా తోటి పిల్లల అలవాట్లు మన పిల్లలకు సోకకుండా జాగ్రత్త వహించినట్లు అవుతుందన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ముందుగా మత్తుపదార్థాలు వాటి యొక్క విపత్కర పరిణామాలపై పూర్తి అవగాహన చేసుకుని వాటిని చిన్నారులకు వాటి దుష్ప్రభావం వాటి ఫలితాలపై అవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థి దశ నుంచే పరిసరాలు పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపైనే ఉందని జగదీష్ అన్నారు. విద్యార్థులకు చిన్న వయసు నుంచి స్మార్ట్ వర్క్ విధానాన్ని అలవర్చుకొని, వచ్చిన అవకాశాలను, కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. విద్యార్థి దశ నుంచే పిల్లలు వారి కలలు సహకారం అయ్యే విధంగా తల్లిదండ్రులు వారిని తీర్చిదిద్దే విధంగా ప్రణాళికను రూపొందించుకొని అమలు చేయాలని ఆయన అన్నారు. పేరెంట్–ఉపాధ్యాయ సమావేశంలో భాగంగా పలువురు విద్యార్థులు ప్రోగ్రెస్ రిపోర్ట్ పై ప్రిన్సిపాల్ విద్యార్థుల ప్రగతి నివేదిక పై మాట్లాడడం జరిగింది. తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అబ్జర్వర్ డాక్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



## –బాబా వారికి క్షీరాభిషేకం

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : రాజవొమ్మంగి శ్రీ గురు దత్త శిరిడి సాయిబాబా వారి ఆలయంలో గురువారం తెల్లవారుజాము నుండి బాబా వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి క్షీరాభిషేకం చేశారు. గురు పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తులు బాబా వారికి ప్రత్యేక పూలు సమర్పించి పాలుతో అభిషేకం చేశారు. ఆలయ పురోహితులు భయ్యా భానుమూర్తి బాబా వారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాడ వెంకటేశ్వరరావు, తూపాటి వీర్రాజు, కాకర్లపూడి సీతారామరాజు, సత్యవతి తదితరులు ఆధ్వర్యంలో భారీ అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు.

# సంస్కరణలు దిశగా నూతన విద్యా విధానం



**రావులపాలెం,మేజర్‌న్యూస్** : నూతన విద్యా విధానం సంస్కరణలు ద్వారా విద్యా వ్యవస్థ పునర్జీవం పొంద గలదని రాష్ట్ర ప్రభుత్వం భావించి మెగా పిటిఎం కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడంతో పాటు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధన దిశగా కృషి చేస్తుం దని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల నందు మెగా పిటీఎం 2.0 శాసనసభ్యులు ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సుమారు 900 మందితో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు సమన్వయంతో విద్యార్థులకు మంచి భవిష్యత్ అందిచాలని సూచించారు. గురు పౌర్ణమి రోజున ఏకకాలంలో ఇటువంటి సమావేశాల అందరి సమన్వయంతో నిర్వహించడం వల్ల విద్యార్థుల పురోభివృద్ధి గణనీయంగా పెరుగుతుంద న్నారు. స్వర్ణాంధ్ర విజన్‌ఏ2047 నాటికి విద్యా వ్యవస్థ అన్ని విధాల పురోగతి సాధించాలని, ఆ యొక్క ప్రధాన లక్ష్యంతోనే ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి బి.వి.రమణ మాట్లాడుతూ మెగా పిటీఎంను పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం శుభపరిణామమన్నారు. మెగా పీటీఎంకు తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, దాతలను ప్రత్యేకంగా ఆహ్వానించి పండగ వాతావరణంలో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కళాశాల విద్యార్థుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ప్రతి విద్యార్థి తల్లి పేరునా మొక్కలు నాటి గ్రీన్ పాస్‌పోర్ట్‌లో నమోదయ్యా రన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను ఆత్మీయంగా సత్కరించారు. చివరిగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి సహపంక్తి భోజనాలను అందరూ ఆరగించి సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపక బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు అన్నారు. గురువారం మండలంలోని 17 గ్రామాల్లో పాఠశాలలలో ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మెగా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులచే మొక్కలు నాటించారు. రంగవల్లులు తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. సహబంతి భోజనాలు చేశారు. అలాగే మహాత్మా గాంధీ కళాశాలలో కరస్పాండెంట్ సెక్రటరీ పి.ఎస్. రాజు; అంకంపాలెం గ్రామంలో ఎంపీడీవో వెంకట్ రామన్, సర్పంచ్ ముత్తాబత్తుల రాజు; ర్యాలీ గ్రామంలో తాసిల్దార్ టి.రాజేశ్వరరావు ల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. మంత్రి నారా లోకేష్ అనునిత్యం విద్యాభివృద్ధిపై ఆరా తిస్తూ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.

# తుర్రూరులో 'శివలింగం, నంది' విగ్రహ ప్రతిష్ట





**రంపచోడవరం, మేజర్‌న్యూస్** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ తుర్రూరు గిరిజన గ్రామంలో శివలింగం, నంది విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. దాతలు, ధార్మిక సంస్థల సహకారంతో అందించిన శివలింగం, నంది విగ్రహాలను గ్రామస్తులు కమిటీగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తుర్రూరు శివాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ పూజా విధానంలో గిరిజన పూజారులు ముర్లరాజారెడ్డి, కడబాల మోహనరావు, శివాధ్మిక అర్చకులు నాగేంద్ర విగ్రహ ప్రతిష్ట చేసారు. ఈసందర్భంగా హర హర మహదేవ్, శంభో శంకర, ఓం నమః శివాయ అంటూ భక్తులు ఘనంగా పూజలు చేసి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో స్థల దాతలు విండెల మంగయ్య, విండెల ఆదియ్య, ధార్మిక సంస్థల ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, హిందూ నేషన్ పౌండేషన్ సెంట్రల్ కమిటీ సభ్యులు రాజా, తోట రామకృష్ణ, కన్వీనర్ గుడ్ల అంకశ్రీనివాసరెడ్డి, విశ్వహిందూ పరిషత్ రంపచోడవరం జిల్లా సత్సంగ ప్రముఖ నల్లమిల్లి వేంకట రామారెడ్డి, మండల క్యాషియర్ లీలా నాగు వీరభద్ర గుప్తా, సవిరెళ్ల వేంకట రమణ, భక్తులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు చెదల కృష్ణారెడ్డి, అరగాటి సూర్యనారాయణ రెడ్డి, చెదల చంద్రశేఖర్ రెడ్డి, చెదల అబ్బాయి రెడ్డి పాల్గొన్నారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ట, పూజలు చేసిన తర్వాత భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.

# ఉన్నత స్థాయికి చేరాలంటే చదువులే ముఖ్యం




**రంపచోడవరం, మేజర్‌న్యూస్** : చదువు ఒక్కటే సామాన్యులను ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం ఇందుకూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, అధ్యాపకులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడారు. సామాన్యులను సైతం ఉన్నత స్థానంలో నిలబెట్టేది చదువు ఒక్కటే కాబట్టి విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని విజ్ఞప్తి చేశారు. అలాగేఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రంపచోడవరం సీఐ రవికుమార్, దేవీపట్నం ఎస్ఐ షరీఫ్, దేవీపట్నం ఎంఈఓ-2 ఎస్.బాలు దొర, దేవీపట్నం తహసీల్దార్ కె.సత్యనారాయణ, కూటమి నాయకులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యార్థులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సి.ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదివాసి జేఏసీ నాయకులు, కూటమి ప్రభుత్వ నాయకులు అధికారులు సమిష్టి కృషి ఫలితంగానే ప్రభుత్వ జూనియర్ కళాశాల దేవీపట్నం మండలం పరిధిలో ఇందుకూరు గ్రామపంచాయతీలో మంజూరు కావడం చాలాసంతోషకరమన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులు అందరూ నిలబడి ప్రతిజ్ఞ చేసారు. ఈసందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులకు కళాశాల ఆవరణలో గేమ్స్ నిర్వహించారు. ఈ గేమ్స్‌లో గెలుపొందిన వారికి రిటైర్డ్ ఉపాధ్యాయులు దుర్గ గణేష్, బిజెపి మండల అధ్యక్షులు కారం రామన్న దొర, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శారపు వెంకట రాయుడు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ సి.ఎల్.శ్రీనివాస్ చేతులు మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు, కొమరం సురేష్ దొర, మడి రాజు, మడకం వరప్రసాద్ దొర, పద్మారావు, జి.శ్రీనివాస్, తల్లిదండ్రులు, లెక్చరర్స్, విద్యార్థులు, మెడికల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం వల్ల కేసులు పరిష్కారం




**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : మధ్యవర్తిత్వం వల్ల కేసులు పరిష్కారం చేసుకోవచ్చునని రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.మురళీ గంగాధరరావు పేర్కొన్నారు. స్టేట్ లెగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఉత్తర్వులు ప్రకారం రంపచోడవరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో 'మీడియేషన్ ఫర్ ద నేషన్ వన్ వీక్ అవేర్నెస్ క్యాంపెయిన్' ను నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. మురళి గంగాధర రావు మాట్లాడుతూ "మీడియేషన్ ఆఫ్ నేషన్" అనే నినాదంతో మధ్యవర్తిత్వం ప్రయోజనాలను తెలియజేసే మధ్యవర్తిత్వం పోస్టర్‌ను విడుదల చేసామన్నారు. అంతేకాక మధ్యవర్తితో ఉపయోగాలకు తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. మధ్యవర్తిత్వం యొక్క ఉపయోగాలను తెలియజేస్తూ ప్రజలు దానిని వినియోగించుకుని కేసులు పరిష్కారం చేసుకోవాలని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు, బ్యాంకు వారికి ఓరియెంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.ఆర్.ఆర్. భగవాన్, వై.శ్రీనివాసరావు, మీడియేషన్ న్యాయవాది చుక్క సంతోష్ కుమార్, ఎండీ.జిలానీ, డి.లక్ష్మీనారాయణ, ఎం.రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తాం

**–ఎమ్మెల్యే శిరీష భాస్కర్, పిఓ కట్ట సింహాచలం**





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : రాజవొమ్మంగి ఏకలవ్య పాఠశాలలో త్రాగునీటి తదితర సమస్యలను పరిష్కరిస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష భాస్కర్, పి ఓ కట్ట సింహాచలంఅన్నారు. గురువారం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి ఏకలవ్య పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అలానే విద్యార్థు లను చూడడానికి వచ్చిన పేరెంట్స్ ని పాఠశాల సిబ్బంది అనుమతించడం లేదని, పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ పాడై త్రాగినేటి సమస్య వచ్చిందని ఎమ్మెల్యే పిఓ దృష్టికి తల్లిదండ్రులు తెచ్చారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలుపై స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో సమగ్ర దర్యాప్తి జరిపి నివేదిక సమర్పించాలని పి ఓఆదేశించారు. అలానే పాఠశాలలో ఆర్ ఓ ప్లాంట్ ఎక్కడ ఏర్పాటు చేయాలో గుర్తిస్తే తక్షణమే ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ అన్నారు. కుటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పలాలను సక్రమంగా వినియోగించుకొని విద్యలో మెరిట్ సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు శివరామచంద్ర రాజు, తహసిల్దార్ సత్యనారాయణ , ప్రిన్సిపల్ కృష్ణారావు,విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం



**– విద్యార్థుల భవిష్యత్తులో కీలక పాత్ర**

**– ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్**

**ఎటపాక, మేజర్‌న్యూస్** : పిల్లల భవిష్యత్తు బావుండాలంటే వారి చదువుల్లో తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని, తద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అలవడుతోందని శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ వెంకట్, త్రిపురపెంటవీడు పంచాయతీ కార్యదర్శి గంగరాజు అన్నారు. ఎటపాక మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సీతాపురం, నందిగామ, తోటపల్లి, గౌరిదేవిపేట, గొల్లగూడెం, పినపల్లి, చిన్న నల్లకుంట, కొత్తూరు నారాయణపురం జడ్పీ ఉన్నత, ప్రభుత్వ గిరిజన హైస్కూల్ లో, తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఇందులో భాగంగా తల్లిదండ్రుల సలహాలు, సూచనలు పాఠశాలల ఉపాధ్యాయులకు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్, గంగరాజు మాట్లాడారు. విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరిగేలా అవగాహన కల్పించాలని పేరెంట్స్‌కు సూచించారు. పిల్లలు కేవలం చదువు మాత్రమే కాకుండా ఇతర ఉపయోగకర యాక్టివిటీల్లో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రగతి ముఖ్యమే అన్నారు. తగిన చర్యలు తీసుకుంటే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.అనంతరం కార్యదర్శిని సన్మానించి, మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఇంచార్జీలు నాగజ్యోతి, సత్యమల్లిక, ఖాసీం, నాగేశ్వరావు, నాగేంద్రమ్మ, వరలక్ష్మి, నమ్రత, దివ్య, కృపా, శివాని, జయంతి, శివాదేవి, వాసవి, ప్రసన్న, జ్యోత్స్న, శ్రీనివాస్, అప్పాజీ, వెంకటలక్ష్మి, హిమన్సి తదితరులు పాల్గొన్నారు.

# భజన గురువులు ఎలిశెట్టి కామరాజుకు ఘన సన్మానం

**పాల్గొన్న శిష్య బృందం**







**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామానికి చెందిన సీనియర్ భజన గురువులు ఎలిశెట్టి కామ రాజును గురు పౌర్ణమి సందర్భంగా పెద్దాపురం మండల ంలోని పలువురు ఆయన శిష్యబృందం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈయన గత 3 శతాబ్దాల నుండి భజన సంకీర్తనలలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించి, దానిలో భాగంగానే భగవద్గీత 18 అధ్యాయాలు బోధించడంలో నేర్పరి. పలు భజన సమాజాలకు భజనలు, హార్మోనియం నేర్పించడం విశేషం. ఈ సందర్భంగా ఆయన శిష్యబృందం గురువు ఎలిశెట్టి కామరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భజన గురువు ఎలిశెట్టి కామరాజు తెలుపుతూ నేను ఇంతమందికి ఈ విధ్య నేర్పడానికి ప్రధాన కారకులు నా గురువు వంకాయలపాటి రాంబాబు, పోసిన రామకృష్ణ, సూరిబాబులకే దక్కిందన్నారు.

ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసరావు, సైలు శ్రీనివాసరావు, సుంకర దుర్గాప్రసాద్, మంచినీల సత్తిబాబు, కుర్ర మహేష్, యేసుబాబు, బత్తుల శివరామకృష్ణ, కామన స్వామి, శివశంకర్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు శ్రీవిఘ్నేశ్వర భజన కళాకారుల జిల్లా జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు భజన గురువులు ఎలిశెట్టి కామరాజును ప్రత్యేకంగా అభినందించారు.

# 'ఆదిత్య'లో వ్యాసపూర్ణిమ పూజోత్సవాలు










**కాకినాడ, మేజర్‌న్యూస్** : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో జూలై 10వ తేదీన 'గురుపూర్ణిమ' సందర్భంగా భగవాన్ వ్యాస మహర్షి చిత్రపటానికి పుష్పమాలలు వేసి సత్కరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ గురువులను ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురుపూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమ అని పిలుస్తారు. హిందువులు ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజున గురుపూర్ణిమ జరుపుకుంటారు. తమ జీవితానికి మార్గనిర్ధేశం చేసి, ముక్తివైపు నడిపించినందుకు ప్రతిఫలంగా గురువులను పూజిస్తారు. వ్యాసమహాముని పుట్టినరోజు కాబట్టి ఈ రోజుకంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుణ మాట్లాడుతూ గురువు అంటే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని బోధించేవారు. హిందు మతంలో గురువును భగవంతునికి భక్తునికి మధ్యసంధికర్తగా భావిస్తుంటారు. వేదవ్యాసుని పూర్వనామం కృష్ణ ద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో సంకలనం చేసిన తర్వాత ఆయనను వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు. పురాణాల ప్రకారం భూమిపై ఉన్న మనుషులందరికీ జ్ఞానాన్ని అందించడం వల్ల, తనను అందరూ గురువుగా భావిస్తారు. మహాభారతం వంటి గొప్పగ్రంధాన్నిఅందించిన వ్యాసమర్షిని గౌరవించడం మన కర్తవ్యం అని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ రోజున గురువుల ఆశీర్వాదం తీసుకున్నవారికి కచ్చితంగా శుభఫలితాలు వస్తాయని చాలా మంది నమ్మకం, వేద వ్యాసుడు జన్మించిన రోజుని గురుపూర్ణిమగా జరుపుకోవాలన్నది అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, యమ్.శ్రీనివాస్, అధ్యాపకురాలు కె.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్ని వ్యాసమహర్షి చిత్రపటానికి పూలమాలు సమర్పించారు.

## రిప్ రాప్‌గా తిరిగి న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవు



**జగ్గంపేట, మేజర్‌న్యూస్** : ఎవరైనా గ్రామాల్లో రిప్ రాప్‌గా తిరిగి న్యూసెన్స్ చేస్తే చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వైఆర్ కే శ్రీనివాస్ హెచ్చరించారు.

జగ్గంపేటలో రిఫ్రాఫ్‌గా తిరుగుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్న నెహ్రూ కాలనీ చెందిన జి.వంశి, గుర్రంపాలెం గ్రామానికి చెందిన ఎంగురుదేవ్‌లకు సర్కిల్ ఆఫీస్ వద్ద జగ్గంపేట సీఐ వైఆర్ కే కౌన్సిలింగ్ ఇచ్చి తదుపరి జగ్గంపేట మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద సత్ప్రవర్తన కొరకు బౌండ్ ఓవర్ నమోదు చేశారు.

## విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి

– ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా



**చింతూరు,మేజర్‌న్యూస్** : విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా పిలుపు నిచ్చారు. చింతూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులుఉపాధ్యాయులు ఏఎస్పీని మేళతాళాలతో ఆహ్వానించి, పుష్ప గుచ్చాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ తెల్లం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలు జోలికి వెళ్లకుండా, మంచిగా చదివి ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, సీఐ దుర్గాప్రసాద్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పెంటమ్మ,భద్రయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా డాక్టర్ సుగుణ రెడ్డికి రెడ్‌క్రాస్ అవార్డ్



**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ మరియు రెడ్‌క్రాస్,కాకినాడ జిల్లా వైస్–ఛైర్మన్ డాక్టర్ సుగుణ రెడ్డి గవర్నర్ ఎస్.నజరీ అహ్మద్ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ పురస్కార్ అవార్డ్‌ను అందుకున్నారు. ఈనెల 9వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన రెడ్‌క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గవర్నర్ ఎస్.నజీర్ అహ్మద్ విచ్చేయగా, రెడ్‌క్రాస్ రాష్ట్రఛైర్మన్ డాక్టర్ వై.డి.రామారావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈకార్యక్రమంలో వరుసగా 7సంవత్సరములపాటు అత్యుత్తమ సేవలను అందిస్తున్నటువంటి కాకినాడ రెడ్‌క్రాస్ సంస్థ ప్రథమస్థానం కైవసం చేసుకుంది. 2022, 23, 24 సంవత్సరములకు ప్రథమస్థానం అవార్డ్‌ను గవర్నర్ ఎస్.నజీర్ అహ్మద్ మరియు రాష్ట్ర అధ్యక్షులు వై.డి.రామారావు చేతుల మీదుగా రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ సుగుణ రెడ్డికి అవార్డ్ ప్రదానం జరిగింది. ఆదిత్య విద్యాసంస్థలు అవార్డ్ గ్రహీత డాక్టర్ సుగుణ రెడ్డికి హర్షం వ్యక్తం చేసారు. కాకినాడ రెడ్‌క్రాస్ ప్రథమస్థానంలో నిలిపినందుకు కార్యవర్గసభ్యులకు అభినందనలు తెలియజేసారు.ఆదిత్య డిగ్రీ కాలేజీలు సమాజసేవా కార్యక్రమాలలో కూడా ఎంతో ప్రోత్సాహకంగా పనిచేసినందుకు, అత్యధికస్థాయిలో బ్లడ్ యూనిట్స్‌లను ఆదిత్య విద్యార్థులు రక్తదాన క్యాంప్‌ల ద్వారా అందజేస్తున్నందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. రక్తదాన శిబిరాలకు ఆదిత్య విద్యార్థులు ఎప్పుడూ ముందు ఉంటారని హర్షం వ్యక్తం చేసారు.ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ యన్.శేషారెడ్డి అవార్డ్ గ్రహీత డాక్టర్ యన్.సుగుణ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

## హుస్సేన్‌పురంలో మెగా పేరెంట్ కార్యక్రమం



**సామర్లకోట, మేజర్ న్యూస్** : మెగా పేరెంట్స్ డే మీటింగ్ సందర్భంగా గురువారం హుస్సేన్‌పురం గ్రామంలో ఎంపీపీ స్కూల్ 1..ఎంపీపీ స్కూల్ 2..నందు నిర్వహించడం జరిగినది... ఈ సందర్భంగా స్కూల్ నందు విద్యార్థుల తల్లి తండ్రులను కూర్చోపెట్టి బోధన కార్యక్రమలు గురించి మరియు ప్రభుత్వం ఇచ్చే పుస్తకాలు స్కూల్ బ్యాగ్స్ యూనిఫార్మ్ స్కూల్ భోజనం కొరకు విద్యార్థుల తల్లి తండ్రులకు వివరించడం జరిగినది.... అనంతరం విద్యార్థుల తల్లి తండ్రులకు ఆటల పోటీలు పెట్టి బహుమతులు అందించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయ లు మరియు పంచాయతీ సెక్రటరీ మరియు పంచాయతీ సిబ్బంది మరియు కూటమి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయానికి రక్షణ ఏది..?



**జగ్గంపేట,మేజర్‌న్యూస్** : స్థానిక గోకవరం రోడ్డులో నిర్మాణంలో ఉన్న సాయిబాబా ఆలయ పై భాగాన్ని అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు పగలగొట్టిన విషయాన్ని జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా ఖండించారు. గురు పౌర్ణమి రోజున భక్తులందరూ సాయిబాబా గుడికి వెళ్లి పూజలు చేస్తూ ఉంటారు. కానీ జగ్గంపేటలో మాత్రం సాయిబాబా ఆలయం పై భాగాన్ని కూల గొట్టారని రాజా మీడియాకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో చాలా ఆక్రమణలు జరుగుతున్నాయని, ఈ ఆక్రమణల్లో భాగంగా ఆలయాలకు కూడా రక్షణ కరువైందని దుయ్యబట్టారు. తక్షణమే అధికారులు స్పందించి ఆలయాన్ని పగలగొట్టిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల ఈ ఆలయం దగ్గరే సాయిబాబా భక్తులతో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమవుతానని మీడియాకు తెలియజేశారు. అనంతరం ఒక భక్తుడు మాట్లాడుతూ ఈ ఆలయ నిర్మాణాన్ని రాజకీయపరంగా కాకుండా, హిందూ ధర్మాన్ని అనుసరించి నాయకులు తగిన న్యాయం చేయాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఈ విషయం తెలిసో, తెలియదో కానీ నియోజకవర్గంలో ఎన్నో ఆలయాలను నిర్మించిన చరిత్ర ఉన్న వారు ఈ ఆలయం పై దృష్టి పెట్టి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట గ్రామంలో ఉన్న వైసీపీ కార్యకర్తలు, సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న తహసిల్దార్ వెంకటలక్ష్మి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్** : పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీ శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాడ మాస జాతర మహోత్సవాల అత్యంత వైభవంగా దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కే. విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దీనిలో భాగంగా గురువారం గురు పౌర్ణమి సందర్భంగా పెద్దాపురం తహల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. వీరికి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కె. విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేద పండితులు స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి వేద ఆశీర్వచనాలు అందజేశారు.